1. మాలలకును మాదిగలకు - ఎరుక లేనాడులకును
ఆని మాంధ్రు లైనవారి - కంపెరికిని విమదలో - విమదలో

2. తాగ నీళ్ల బావులూ - తానమాడే చెరువులూ
చాప కూళ్ల సత్రగూలు - సామి వారి పూజలు - విమదలో.

3. ఆండ రెమ్మ పాలు యిచ్చె - అంప రెయ్యా బువ్వ బెట్టె
కల్ల బొల్లి భేదములకు - కారణముల తెల్పరో - విమదలో

4. కట్టెలన్ని మట్టి వాయె - కట్టెలోది దేవు డాయె
కట్టె కట్టె నడుమ మనకు - వట్టి భేద మెట్టనో - విమదలో.

5. నీవు నేను నీళ్లు నిప్పు-చెట్లు పుట్ట గట్టు మిట్ట
చేప జెల్ల దేవు డైతె - చెప్ప రాని దెవమురో - విమదలో.

6. అంట రాని దేవు డంట - అంట వచ్చె దేవు డంట
చదువు కున్న వాళ్ల కంటె - చాక లోళ్లె మేలుగో - విమదలో.

7. అందరి నొస్ట పొద్దు బొడిచె - అందరి నొసట పొద్దు గూకె
ఎల్ల వారి కంటె నీవు-ఎక్కు వేల చెప్పరో - విమదలో.

8. నిన్ను గొడితె పాలు గారి నన్ను గొడితె నీళ్లుగారి
గొప్ప కొద్ది రకము లిందు-కలవొ లేవొ తెల్పరో - విమదలో.

9. ముప్పై కోట్ల దేవతలతో-ముచ్చ టైన పుణ్య భూమి
బానిసత్వ మనెడు పాడు-పంట లేల పండెరో - విమదలో.

[వీరమ్మ అనే ఆమె కృష్ణాజిల్లా ఉయ్యూరు కాపురస్తురాలగు గొల్ల మనిషి. ఈమె తన భర్త చింతయ్య అను వానితో సహా గమనము గావించిన కథ నాటకముగ వ్రాయ బడ్డది. ఈ క్రింది పాట లానాటకములోవి.]

